విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 05, ఏప్రిల్ 2024 4పేజీలు

టీడీపీకి పెరుగుతున్న ప్రజాధరణ

39,40 డివిజన్లలో నారాయణ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ప్రజలు ఆహ్వానించే తీరు అమోఘ మని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఆయన 40,39 డివిజన్లలోని మూలాపేట తదిరత ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు నారాయణకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన నారాయణ.. ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. మన ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మూలాపేట దేవాలయం, తదితర ప్రాంతాల్లో పర్యటించినప్పుడు దేవాలయాల అభివృద్ధికి మనం చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. మనం చేసిన పనులే ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయన్నారు. నేను మంత్రి ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు ఓసారి మా ప్రాంతానికి రండి అన్నారు. సరేఅని అక్కడికి వెళితే దోమలు, దుర్గంధమైన

2

కాకాణి గోవర్ధన్ రెడ్డిపై సొంత మండలంలో తిరుగుబాటు

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సొంతమండలంలో తిరుగుబాటు మొదలైంది.బిరదవోలు మాజీసర్పంచ్ వెన్నపూసశ్రీనివాసులు రెడ్డి, వెన్నపూస వెంకటరమణారెడ్డి, పోసిన చిన్నబ్బయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు బడుగు వసంత శ్రీనివాసులు, బడుగు శ్రీనివాసులు గౌడ్, బత్తల దినేష్ రెడ్డి, రావుల భాస్కర్ గౌడ్, బడుగు శ్రీనివాసులు, గుడి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి మాజీ మంత్రి,సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ మైనింగ్, అరాచకాలు, దోపిడీ, భూకుంభ కోణాలు,కక్ష సాధింపులతో పాటు రైతువ్యతిరేక చర్యలతో విసుగెత్తిపోయిన పొదల కూరు ప్రజానీకం ఊళ్లకు ఊళ్లుగా సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని ఆశీర్వదించేందుకు సిద్ధమయ్యారు. కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల ప్రాజెక్టు,సోమశిల దక్షిణ కాలువ, చిట్టేపల్లి తిప్ప వద్ద మెగావాటర్ ప్లాంట్, పొదలకూరు పట్టణంలో అత్యాధునిక వసతులతోఆస్పత్రి నిర్మాణం,దశాబ్దాలుగా రహదారులకు నోచుకోని ఊర్లకు రోడ్ల నిర్మాణం, జల సంపదనుకాపాడేందుకు చెక్ డ్యాంలు వంటి ఎన్నో మంచి పనులు చేసిన సోమిరెడ్డికి పొదలకూరు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు.

ఆత్మకూరుఅభివృద్ధి టీడీపీతోనే సాధ్యం - వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని నెల్లూరు ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆత్మ కూరులోని కల్యాణ మండ పంలో టీడీపీ, బీజేపీ నాయకులతో నిర్వహించిన కార్యక్ర మంలో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలోకలిసి పాల్గొ న్నారు. ముందుగా ఆత్మకూరుకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆనం ఆధ్వర్యం లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఆత్మకూరులో జరిగా యన్నారు. ఒక అనుభవజ్ఞుడైన నాయకుడుఆనంరామ నారాయణరెడ్డి అని, అలాంటి వ్యక్తి ఆత్మకూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, తప్పకుండా గెలిపించుకోవాలన్నారు.

పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది..ఈ ఆత్మకూరు నియోజక వర్గంలో యువతఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తప్పకుండా తాను ఎంపీ అయిన వెంటనే ఆత్మకూరుకు కంపెనీలుతెచ్చేబాధ్యతతానుతీసుకుంటానన్నారు.ఇక్కడియువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అనేక మంది యువత ఇతరప్రాంతాలకువలసవెళుతున్నారనిఆ వలస లను కూటమి ప్రభుత్వం కట్టడి చేస్తుందని వివరించారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ అని, ఆ బ్రాండ్ పేరు వింటేనే రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడతాయన్నారు. అలాంటి వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం బాగుపడుతుందని వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిఎమ్మెల్యేగా ఆనం ని, ఎంపీగాతననుగెలిపించాలని కోరారు.

పార్టీలోచేరిన200మంది నాయకులు:.

ఈ సందర్భంగా సమావేశం అనంతరం అనంతసాగరం గ్రామా నికి చెందిన నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వేమిరెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, కర్నాడి ఆంజనేయరెడ్డి, టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, యానాదయ్య, కిర్రాక్ ఆర్పీ,ఇతర ముఖ్యనాయకులు, కార్య కర్తలు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్

విశాలాంధ్ర - కావలి : ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంటింటికి పింఛను పంపిణీ చేయాలని, అలా కాకుండా వాలంటీర్లను తొల గించారనే నెపంతో తెలుగుదేశం, ప్రతిపక్ష పార్టీలపై వేయడం సబబు కాదని జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. గురు వారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పింఛన్లను రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని ఎలక్షన్ కమిషన్ తెలియజేసినప్పటికీ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లడం జరిగిందని అన్నారు. హైకోర్టులో కూడా ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచాలని తెలిపినప్పటికీ పింఛన్ దారులందరికీ అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ మీద, ప్రతిపక్షాల మీద నెట్టేసి ప్రభుత్వం లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని అన్నారు. గతంలో కోడి కత్తితో ఆడిన డ్రామాలాగా, దీనిని కూడా అలా చూపాలను కోవటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర పింఛన్దారులకు ఇచ్చేందుకు డబ్బులు లేక ఇలాంటి డ్రామాలు ఆడుతుందన్నారు. వాలంటరీ లు అనేవారు వైయస్సార్సీపీ కార్య కర్తలా లేక సేవచేసే వారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్ కమిషన్ చెప్పిన విధానాన్ని తప్పుపడటం సరికాదన్నారు. ఈ రాష్ట్రంలో 65 లక్షల మంది పింఛన్ దారులు ఉంటే 1,32,000 మంది సచివాలయ

2

నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్ ను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలో కొచ్చిన తర్వాత శాంతి భద్రతల పర్యవేక్షణ, తదితర అంశాల్లో వైఫల్యం చెందారంటూ రెండు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల కమీషన్ ముగ్గురు ఐఏఎస్‌లు, ఆరు మంది ఐపిఎస్ అధికారు లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయనతో పాటూ గుంటూరు రేంజ్ ఐజి పాల్ రాజు కూడా ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకూ వీరికి ఎలాంటి పోస్టింగులు ఇవ్వరాదంటూ ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు చేసింది. ఈ నేపద్యంలో బదిలీలతో ఖాళీ అయిన పోస్టులను కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ భర్తీ చేసింది.

ఇందులో భాగంగా గుంటూరు రేంజ్ ఐజిగా త్రిపాటిని, నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రి 8 గంటల కల్లా వీరు బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఎద్దల చెరువువద్దబస్సుయాత్రలో తెలుగుదేశంపార్టీనేత, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పెద్దసంఖ్యలో కార్యకర్తలు,అనుచరులుతో ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీనుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు, కార్యక్తలనుద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూఇక్కడికి వచ్చిన అన్న దమ్ములందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకు తున్నాను. అందరినీ కలిసే పరిస్థితి కష్టం అనేది దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఎన్నికల ప్రచారం మధ్యలో ఉన్నాం కాబట్టి, వెళ్లాల్సిన రూటు ఇంకా చాలా ఉంది. ప్రతి ఒక్కరినీ కలవలేకోయాం అని బాధపడవద్దు అని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ అందరికీ ఇదే నా రిక్వెస్ట్ అని ప్రస్తావిస్తూఇక్కడికి వచ్చినందుకు మీఅందరికీ పేరు, పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుయజేస్తున్నాను. 6వ తేదీన కావలిలో "కావలి సిద్ధం" సభ కూడా మీదగ్గరే జరుగుతుంది.నెల్లూరుపార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ అల్లూరు మాజీ ఎమ్మెల్యేటిడిపి నాయకుడు కాటంరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి పార్టీలో చేరడం కావలి నియోజకవర్గంలో మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సిఎం జగన్ బస్సు యాత్రలో తిరుపతి జిల్లా రేణిగుంట ఎద్దల చెరువు వద్ద తనఅనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.విష్ణువర్ధన్ రెడ్డికి పార్టీ కండువా కప్పిపార్టీలోకిజగన్ఆహ్వానించారు.700మంది అనుచరులతో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో విష్ణువర్ధన్ రెడ్డి పార్టీలో చేరడంచాలా సంతోషంగాఉందన్నారు. పార్టీలోచేరడంవల్లకావలినియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బలం చేకూరుతుందని విజయసాయిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్ర శేకర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

టీడీపీకి పెరుగుతున్న ప్రజాధరణ

(మొదటి పేజీ తరువాయి)

వాసన వెదజల్లుతుంది. ఈ వాసన భరించలేకపోతున్నామని చెప్పారన్నారు. అక్కడిక్కడే అధికారులను పిలిపించి కోనేరు అభివృద్ధి పనులను సర్వాంగ సుందరంగా చేయిచామన్నారు. ఈ రోజు అది బ్రహ్మాండంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేస్తే మరచిపోరు అనేదానికి ఒక నిదర్శనమన్నారు. ఈ పరిసరాల్లో చూస్తే అప్పటి రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని తెలుగుదేశం ప్రభుత్వంలో రోడ్ల ఎంతో చక్కగా నిర్మించామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మొత్తం పూర్తయిపోయింది. ఒక్క కనెక్షన్లు ఇచ్చి ఉంటే ఎంతో బాగుండేదన్నారు. మళ్లీ రోడ్లు పగులగొడతారనే వదంతాలను ప్రజలు నమ్మొద్దన్నారు. రోడ్లు ఎక్కడా పగులగొట్టేది లేదన్నారు. పింఛన్ల విషయంపై అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .

పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ఉన్నారన్నారు. వారందరి ద్వారా ఇళ్ళకే పింఛను ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. వాలంటరీలు అధికార పార్టీ ఒత్తిడికి లొంగి రాజీనామా చేయొద్దని ఏ ప్రభుత్వం వచ్చినా ప్రభుత్వ సేవకులుగానే ఉందామని, రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమని నిందలు వేసుకోవద్దని సూచించారు. మీకు ఎప్పుడూ కమ్యూనిస్టు పార్టీలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దమ్ము దర్గా బాబు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం తీర్ధం తీసుకున్న విష్ణు వర్గం

నాగులవరం మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి సహా పలువురికి కండువాలతో ఆహ్వానించిన కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-చిట్టగుంట:దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకుని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలు మండలం నాగులవరం మాజీ సర్పంచ్ గణేసం రమేష్ రెడ్డి తోపాటు మండలానికి చెందిన మాధవి, ప్రవీణ్, వంశీ, గణేష్ తదితరులకు ముసునూరు ప్రచార కార్యక్రమంలో ఉన్న తెదేపా, జనసేన,బిజెపి అభ్యర్థి కావ్యా కృష్ణారెడ్డి పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్ రెడ్డి పార్టీలోకి రావడం తనకెంతో సంతోషంగా ఉందని కావ్యా అన్నారు. ఒక్క నాగులవరం మాత్రమే కాదు నియోజకవర్గం మొత్తంగా పలుకుబడి కలిగిన నాయకుడిగా అభివర్ణించారు. నిబద్ధత కలిగిన నాయకులకి ప్రత్యేక గౌరవం ఉంటుందని చెబుతూ రమేష్ రెడ్డి తోపాటు చేరిన అందరికి పార్టీలో విశేష ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. విలువలు ఉన్న చోట ఉంటేనే గౌరవం రమేష్ రెడ్డి ఏ నాయకుడైన, వ్యక్తికి ఐనా విలువ ఉన్న చోట ఉంటేనే గౌరవం ఉంటుందని కావ్యా కృష్ణా రెడ్డి కి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ఇకపై వారివెంటే తాము నడుస్తామంటూ వారిని ఎమ్మెల్యే చేసుకోవడమే లక్ష్యం అన్నారు. ప్రచార యాత్రలో ఉన్న కార్యకర్తలు పార్టీ నినాదాలతో సందడి చేశారు.

టిడిపి గూటికి వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలకేంద్రంలో బి అగ్రహారం గ్రామంలోని గురు వారం జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొనగా ఎన్ఆర్ఐ అక్కులరెడ్డి శ్రీనివాసరెడ్డి కల్లూరు భాస్కర్‌రెడ్డి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి తో పాటు 30 కుటుంబాలు ఆనం సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా అక్కుల రెడ్డి వర్గసభ్యులు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని పూర్వ వైభవం రావాలంటే ప్రతీకార్యకర్త శక్తి వంచన లేకుండా కష్టపడి ఆనంను గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆనం కైవల్యరెడ్డి ఆనం మురళి మెట్టూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేఖం కాదు

- కావలి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర - కావలి : వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని, రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకమని కావలి టీడీపీ - బీజేపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 14వ వార్డులో, కావలి రూరల్ మండలం రుద్రకోటలో గురువారం ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని ఇంటింటికీ వెళ్లి ఇచ్చినా రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు.ఎన్టీ రామారావు రూ.35తో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారని, 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచారని, ఏడాదికి రూ.250 పెంపుతో జగన్ రెడ్డి ఐదేళ్లలో కేవలం రూ. వెయ్యి పెంచారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4వేలు పింఛన్ ఇస్తామన్నారు. పింఛన్ల పంపిణీ విషయం

లో జగన్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తోం దన్నారు. 2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. జగన్ రెడ్డి జీవితమంతా బూటకపు రాజకీయాలు, డెడ్ బాడీ పొలిటిక్స్, బూటకపు ప్రచారాలే చేస్తున్నారన్నారు. అధికారం లోకి వచ్చిన తరువాత ఇంటింటికీ తిరిగి రూ.4 వేల పింఛన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ రోజుకి నాలుగో రోజులు అయ్యిందని, ప్రభుత్వం దగ్గర నిధులు లేవని, పింఛన్లు ఇవ్వడం లేదని, ఉద్యోగులకు జీతాలు లేవని తెలిపారు. వివేకా హత్య, కోడి కత్తి డ్రామాలు ఆడి సానుభూతితో అధికారంలోకి జగన్ రెడ్డి వచ్చారని, ఇప్పుడు వృద్ధులను చంపి టీడీపీని నిందిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసిందన్నారు. వెంటనే ఇంటింటికి పింఛన్ పంపిణీ చేపట్టాలన్నారు..

నిబంధనలను పాటించని కార్పొరేట్ స్కూల్‌కు నోటీస్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నగర పాలక సంస్థ సూచించిన నిబంధనలను కార్పొరేషన్ వ్యాపార అను మతులను పొందిన అన్ని సం స్థలు, వాణిజ్య కార్యా లయాల్లో తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. స్థానిక మాగుంట లే అవుట్ లోని డాక్టర్ కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యా సంస్థను, ఇస్కాన్ టెంపుల్ సమీపంలోని ఎస్.ఆర్.కె స్కూల్, మినీ బైపాస్ రోడ్డు వనంతోపు సమీపంలోని మయూర్ డెకార్స్ ను డాక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ట్రేడ్ లైసెన్స్‌లు, ఎన్.ఓ.సి సెర్టిఫికెట్‌లు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వ హణ, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితరఅంశాలను ఆయా ప్రాంగణాలలో పరిశీలించి మరింత మెరుగైన చర్యలు చేపట్టాలని నిర్వా హకులకు సూచించారు.కార్పొరేషన్ నిబంధనలను ఉల్లంఘించిన కె.కె. ఆర్.గౌతమ్ విద్యా సంస్థకు నోటీసులు జారీ చేశారు. విద్యార్థులకు ప్రాం గణంలో మరింత మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలను కల్పించాలని స్కూల్ నిర్వాహకులకుసూచించారు.

వాలంటీరు వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు -వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:వాలంటీరు వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, వాలం టీరు ముసుగులో రాజకీయాలు చేసేవారికి తాము వ్యతిరేఖమని ఎన్‌డీఏ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుం దన్నారు. ఈ ప్రభుత్వం వాలంటీర్లను రెచ్చ గొట్టడం ద్వారా రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని, వారు రోజుకు 20 పింఛన్లు ఇస్తే రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లతో సీఎం జగన్ గారు కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికీ తిరిగి రూ.4 వేల పింఛన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. పింఛను రాక ఈ రోజుకి నాలుగో రోజులు అయ్యింది. ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. పింఛన్లు ఇవ్వడం లేదు, ఉద్యోగులకు జీతాలు లేవు. ప్రతిపక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసింది. ఏపీలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. అవి పట్టవని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును టీడీపీ72 శాతం పూర్తి చేసింది.టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీరు అందించేదన్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా ఎన్‌డీఏ కూటమి గెలవాలని, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని వివరించారు.

ఇఫ్తార్ విందులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని గాంధీనగర్ పెద్దమసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 29వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్ అధ్వర్యంలో ఆత్మీయ ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆయన ఉపవాస దీక్షలో చేస్తున్న ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ప్రతి ముస్లిం సోదరులకు ముందస్తురంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర వైసీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఐటీ భాగం నాయకులు షేక్ జాకీర్, షేక్ రియాజ్, ఇస్మాయిల్ ఖాదరి, నాయబ్ రసూల్, హంషిద్ అలీ, షేక్ ఖలీల్, ఇస్మాయిల్, ఖాద్రీ, ఖయూమ్, అహ్మద్, ఇంతియాజ్, రఫీ, ఆరిఫ్ అల్తాఫ్, ఫయాజ్, బషీర్, షబ్బర్, మంజూర్, నిసార్, పట్టాభి డివిజన్ వైసీపీ నాయకులు కొండా సాయిరెడ్డి సిహెచ్ సూరిబాబు, ఆర్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన ఇంటూరి

విశాలాంధ్ర కందుకూరు రూరల్ :టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తల్లి సుబ్బమ్మ మరణించారు.గురువారం తూర్పునాయుడుపాలెం గ్రామంలో జరిగిన సంస్మరణ సభ కు ప్రకాశం జిల్లా ముఖ్య నాయకులతో కలిసి కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పొదలకూరుపట్టణంలోకాకాణి పూజిత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :పొదలకూరు పట్టణంలోని చిట్టేపల్లి పరిసర ప్రాంతాలలో గురువారం నాడు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరిగి అందరిని ఆప్యాయంగా పలకరించింది. జగన్, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాలనలో మాకు అందాయన్న పొదలకూరు పట్టణ ప్రజలుప్రతి ఒక్కరికి వైసీపీ పాలనలో మేలు జరిగిందన్న కాకాణి పూజిత కచ్చితంగా తన తండ్రి కాకాణికి ఓటు వేసి గెలిపిస్తామన్నారు. అన్న కాకాణిపూజిత సీఎంగా జగన్‌ను ఎమ్మెల్యేగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ని మరోసారి గెలిపించాలని పూజిత విజ్ఞప్తి చేశారు.

వాలంటీర్ల వ్యవస్థకుటీడీపీవ్యతిరేకం కాదు- టీడీపీజిల్లాఅధికారప్రతినిధి

విశాలాంధ బ్యూరో నెల్లూరు :వాలంటీర్ల వ్యవస్థకు తెలుగుదేశంపార్టీ వ్యతిరేకం కాదని టీడీపీ జిల్లా అధికారప్రతినిధి కువ్వారపు బాలాజీ స్పష్టం చేశారు. గురువారం నెల్లూరులోని 9వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను జగన్ బాని సల్లాగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసేవ చేసే వాలంటీర్లను పనితీరును అభినందిస్తున్నామని, అయితే రాజకీయాలు చేసే వాలంటీర్ల పనితీరు సరికాదన్నారని హితవు పలికారు. వాలంటీర్లను రెచ్చగొట్టి వైసీపీ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తుందని ఎద్దేవాచేశారు. ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ల వ్యవస్థను ఎన్నికల కమీషన్ పక్కన పెట్టిందని, అందుకు ప్రత్యమ్నాయంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న 1.26 లక్షల మంది సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇచ్చినా రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. అయితే రాజకీయంగా లబ్ధి పొందాలని వైసీపీ నాయకులు రాజకీయనాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అసలు పింఛన్ ప్రక్రియను ప్రారంభించింది టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు అని గుర్తుచేశారు. అలనాడు 35 రూపాయలతో పింఛన్ను ప్రారంభించగా కాలక్రమేణ 200 రూపాయలు ఉన్న పింఛన్ను 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏకంగా వెయ్యి రూపాయలు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం ఒకేసారి ఏకమొత్తం రెండు వేల రూపాయలు పెంచి అవ్వతాతలను, వితంతువులను, దివ్యాంగులను ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తదనంతరం మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన జగన్ 250 రూపాయలు వంతున పెంచుతూ లబ్ధిదారులకు తీరని నష్టం చేకూర్చారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా రాజకీయ లబ్ధి కోసం వాలంటీర్ల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నాటకమంతా జగన్ ఆడిస్తున్న కుటిల రాజకీయమని మండిపడ్డారు. త్వరలో రానున్న కూటమి ప్రభుత్వంలో మెరుగైన రీతిలో వాలంటీర్ల సేవలను వినియోగించు కుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు ఒకేసారి 4000 రూపాయల పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు.

కలెక్టర్‌ను వెంటనే విధులనుండి తొలగించాలి- బిజెపి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ మాటాడుతూ రాష్ట్రంలో ఉండే వాలంటీర్లను వైయస్సార్సీపి కార్యకర్తలుగా వాడుకుంటూ, వాలంటీర్లు ఉండేది ప్రజలకు సేవ చేసేదానికే కానీ వైయస్సార్సీపి పార్టీకి కాదుఅనిఅన్నారు.జిల్లాకుసంబంధించిన అధికారి అయినటువంటి కలెక్టర్ ఎన్నికలఅధికారిఎవరైతే అవినీతిపరులు ఉన్నారో అధికారపార్టీకి కొమ్ముకాస్తున్నావాళ్ల మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని,కాకాని గోవర్ధన్ రెడ్డి కి ఉన్నా ఓఎస్ డి ఎంపీడీవో సరళ ఎన్నికల కోడ్ వచ్చినా ఇప్పటికీ ఇన్చార్జిగా కొనసాగుతున్నారని,. గతంలో చిత్తూరు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఈ కలెక్టర్ ఎలాగ పనిచేసారో మనం చూసామనీ ఆయన పనితనం మెచ్చుకునే ఈ జిల్లాకి మార్చారని భరత్ అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాలఎంపీడీవోలుఇంకాఎందుకుఇన్చార్జిలుగా కొనసాగుతున్నారో కలెక్టర్ హరి నారాయణ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్డీఏ భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కప్పిర శ్రీనివాసులు అరెస్ట్ చేయడం అన్యాయం అక్రమని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, స్టేట్ లీగల్ సెల్ మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్, కుప్పా ప్రసన్న, గిరి కుమార్ గౌడ్, రాములు, తదితరులు పాల్గొన్నారు

మండలంలో 96 శాతం పెన్షన్లుపంపిణీ-ఎంపిడిఓ గంగయ్య

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో 6695 పెన్షన్లులకు, రెండు రోజులకు 6300 మందికి పెన్షన్లు పంపిణీ చెయడం జరిగిందని,రాపూరు ఎంపిడిఓ గంగయ్య తెలియజెసారు. ఈసందర్భంగా గంగయ్య మాట్లాడుతూ. .మొత్తం పెన్షన్ కురూ రెండు కోట్ల డెబై ఎనిమిది వెలు విడుదల కాగ రెండు రోజులకు మంగళ వారం బుధవారం పంపిణీ లోరూ కోటి తోం బై రెం డు లక్షలు 6300 మందికి పం పిణి చెయడం జరిగిందని, ఊర్లో లెని వారికి,రా లెని వృద్ధ,వికలాంగులు కు ఫోన్ చెయడం వారి ఇంటి అడ్రస్ లు తీసుకొని రాలెని వారికి ఇంటికి వెళ్ళి పంపిణి చెయడం జరుగుతుందని, ఊర్లో లెని వారికి 6 వ తెది శనివారం పైన్షన్ పంపిణి చివరి రోజని ఫోన్ ద్వారా తెలియజెయడం జరిగిందని.395 పెన్షన్ దారులకు పెన్షన్లు పంపి చెయవలసి వున్నదని శనివారంతో పెన్షన్ పంపిణి చివరి రోజు అని ఎంపిడిఓ గంగయ్య తెలియజెసారు.

రాష్ట్రానికి ప్రత్యేక హొదా కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే రాష్ట్రానికి 10 సంవత్సరాల ప్రత్యేక హొదా వస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక ఓ లాడ్జిలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు ఇందిరమ్మ నుంచి రాజీవ్ గాంధీ వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఈ సందర్భంగా అన్నారు జరగనున్న ఎన్నికల్లో భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూస్తామని అన్నారు రాష్ట్రంలో కూడా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని దివంగత నేత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ తరపున ఈ నియోజకవర్గంలో అనేకమంది ఎమ్మెల్యేలు గెలిచారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 8350 నగదును వారి ఖాతాల్లో వికలాంగులకు 6000 వితంతువులకు వృద్ధులకు 4000 పెన్షన్ అందిస్తామన్నారు 2 లక్షలు రైతు రుణమాఫీ అయిదు లక్షలతో ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో గెలిచేందుకు కృషి చేసే చేస్తామన్నారు మహిళలు యువకులు ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జలదంకి మండల అధ్యక్షులు నరేంద్ర చౌదరి విజయకుమార్ బాబురావు కాలేశా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం బస్సు యాత్రతో జాతీయ రహదారి వద్ద...

"11కేవి లైన్ల "క్లియర్..అష్ట కష్టాలతో ట్రాన్స్కో సిబ్బంది లైన్లు తొలగింపు.. ఆరు గంటల కరెంటు అంతరాయం

విశాలాంధ్ర - మనుబోలు:మనుబోలు చెన్నై కలకత్తా 16 నంబరు వద్ద ఎట్టకేలకు 11 కేవీ లైన్లు తొలగించారు.ఈ పనుల వల్ల గురువారం ఉదయం నుండి మధ్యాహ్నము వరకుకరెంట్ నిలిపి పనులు పూర్తి చేసారు.. స్థానిక కోదండరాంపురం పోలీస్ స్టేషన్ నుండి పిడూర్ రోడ్డు ఫ్లైఓవర్ వరకు నాలుగు చోట్ల అటు ఇటు 11 కెవి లైన్ఉన్నాయి.వైస్సార్ బొమ్మ వద్ద నుండి ఏడబ్ల్యుఎస్ కాలనీ వద్ద 11కేవీ లైన్ హైవే రోడ్ దాటుతుంది. ఈ లైన్ ఎత్తు లోడుతో వెళ్ళేలారీలకు తరచు టచ్ అయేది.

బస్ యాత్రతో లైన్ క్లియర్ :గురువారం సాయంత్రం సీఎం జగన్ మోహన్ రెడ్డి బస్ యాత్రనాయుడుపేట నుండి నెల్లూరు కు ఈ మార్గంలో వెళ్ళు తుంది. ఈ బస్ 20 అడుగుల ఎత్తు ఉంటుంది. బస్ టాప్ తగులు తుందని గుర్తించిరెండు లైన్లు ఎత్తు పెంచారు. రెండు లైన్లు తొలగించారు.అధికారులుకరెంట్ లైనులు తొలగించారు. అందుచే 6గంటలు నిలిపి ఈ పనులు పూర్తి చేసారు. ముఖ్యమంత్రి బస్ యాత్రతో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య క్లియర్ చేసారు.

ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అన్ని అంశాలపై అవగాహన :రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతుల నిర్వహణతో అన్ని అంశాల్లో అవగాహన కల్పించామని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్., తెలిపారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, స్థానిక డి.కె. మహిళా కళాశాలలో ఎన్నికల శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. మాట్లాడుతూ శిక్షణలో అన్ని అంశాలపట్ల ఉత్తమ తర్ఫీదు ఇచ్చామని, సందేహాలకు తావులేకుండా మాస్టర్ ట్రైనర్స్ వివరించారని తెలిపారు.శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరియల్ పరిశీలించుకోవడం, మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్ ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్. ల రీ ప్లేస్ మెంట్, వి.వి. ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు, హౌస్ ఆఫ్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టి పి. ఆర్.ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

నాయుడు పేట సిద్ధం సభకు బయలుదేరిన రాపూరు మండల నేతలు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్రె డ్డి తలపెట్టిన బస్సు యాత్ర గురువారం నాయుడు పేటలో జరిగే సిద్ధం బహిరంగ సభకు రాపూరు మండలం నుండి మండల వైఎస్ఆర్ సీపీ ప్రముఖులు పాప కన్ను మధుసూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్యేక్షణ లో మండల వైసిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ దం దొలు లక్ష్మీనారాయణ రెడ్డి అధ్వ ర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్ మరియు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దెవస్థాన పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, తిరుపతి పార్ల మెంట్ జిల్లా మైనారటి సెల్ ప్రదాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా,మండల నాయకులు 21పంచాయితీలలోని వైఎస్ ఆర్ సిపి నాయకుల అధ్వర్యంలో వెలాది మంది కార్యకర్తలతో మధ్యాహ్నం రెండు గంటలకు నాయుడు పేటలో జరిగే సిద్ధం సభకు బయలు దెరిన జనసమూహం.

అంగన్వాడి సెంటర్లను ఆకస్మికంగా సందర్శించిన పీడి హేన సుజన్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రాపూరు, మల్లమ్మ గుంట,కోటూరు పాడులోని అంగన్వాడి సెంటర్ల ను గురువా రం ఐసిడిఎస్ పిడి బి. హేన సుజన్ ఆకస్మికంగా సందర్శించారు. వీరితో పాటు సిడిపిఓ సునంద సూపర్ వైజర్ శారదా దేవి అంగన్వాడి కేంద్రాలనుపరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. కోటూ రు పాడు అంగన్వాడీ స్థలంలోని బోర్ ఆక్రమించుకున్నారన్న విషయంపై రేవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ సురేష్,స్థానికులతో పిడి హేనా సుజన్ స్థలం పరిశీలిం చారు. అనంతరం డిటి సురేష్ సంబంధిత పత్రాలను పరిశీలించి కొలతలు వేసి హద్దులు పెట్టిస్థామని తెలియ జేసారు.

నాయుడు పేట సిద్ధం సభకు రాపూరు కార్యకర్తలు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి తలపెట్టిన బ స్సు యాత్ర గురువారం నాయుడు పేటలో జరిగే సిద్ధం బహిరంగ సభ కు రాపూరు మండలం నుండి మం దల వైఎస్ఆర్ సీపీ ప్రముఖులు పాప కన్ను మధుసూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్యేక్షణ లో మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారాయణ రెడ్డి అధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్ మరియు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దెవస్థా న పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి,తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారటి సెల్ ప్రదాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా, మండల నా యకులు 21 పంచాయతీలోని వైసిపి నాయకులు అధ్వర్యంలో వెలాది మంది కార్యకర్తలతో మధ్యాహ్నం రెండు గంటలకు నాయుడు పేటలో జరిగే సిద్ధం సభకు బయలు దెరారు.

ఏపీజిఎల్ఐ సమస్యలపై ఎస్టియు వినతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఏపీజి ఎల్ఐనూతన విధానంలోని సమస్యలపై పరిష్కారం కోరుతూ తిరుపతి జిల్లా ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె రమేష్ బాబు, జగన్నాథంలు అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఖాతాలలో మిస్సింగ్ క్రెడిట్ కోసం కార్యాలయాలు చుట్టూ తిప్పకుండాడిడిఓలద్వారా షెడ్యూ ల్స్ తెప్పించుకొని ఉపాధ్యాయుల ఖాతాలలో జమచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీజిఎల్ ఐబాండ్లను డిడిఓల ద్వారా ఉపాధ్యాయులకు ఇప్పిం చాలని నూతన ఆన్లైన్విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఆన్లైన్ విధానాన్ని ఇంకా సులభతరం చేసి సర్వర్వే గాన్నిపెంచి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరగా అసిస్టెంట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ దొరవారిసత్రం ఉపాధ్యాయులు మురళీ కృష్ణ పాల్గొన్నారు.

నిడుముసలి గ్రామంలో వైసిపి ఖాళీ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: ఇందుకూరుపేట మండలం నిడుముసలి గ్రామంలో వైసిపి వుందా ఖాళీ అయిందా అన్న అనుమానం వస్తుంది. నిన్నాకు నిన్న నిడుముసలి వైసిపికి చెందిన గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మందీ మార్బలంతో వచ్చి కోవూరు ఎన్డీయే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గురువారం అదే నిడుముసలి గ్రామానికి చెందిన వైసిపికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లు నాగరాజు, అఖిల్, స్థానిక వైసిపి నాయకులు గాలి మల్లి కార్జున్, గాలి నరసింహాల ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలను వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాలారు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డినిగెలిపించుకుంటామన్నారు.

బార్ అసోసియేషన్ సభ్యుల మద్దతు కోరిన ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు, యువ నాయకులు ఇంటూరి రాజేష్ కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. తొలుత ఇటీవల నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన చెనికల రమేష్ ని, ఉపాధ్యక్షులు శ్రీ ఉండవల్లి వెంకట సుబ్బారావుని, ప్రధాన కార్యదర్శి పండిట్ సంపత్ కుమార్‌ని, జాయింట్ కార్యదర్శి సి హెచ్ నాగేంద్ర శర్మని, కోశాధికారి వాశిరాజు వెంకట సుబ్బరామయ్యని ,లైబ్రేరియన్ రవీంద్ర చౌదరిని, జూనియర్ ఎక్జిక్యూటివ్ షేక్ యాసిన్‌ను కలిసి అభినందించి శాలువాతో సత్కరిం చారు. వచ్చే ఎన్నికల్లో కందుకూరు నుంచి పోటీ చేయ నున్న తనకు మద్దతు కావాలని, విద్యావంతులైన తమ ఆశీస్సులు అందించాలని ఇంటూరి రాజేష్ కోరారు.వారందరూ పెద్ద మనసుతో ఆశీర్వదించి రాజేష్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

బీజేపీలో చేరిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఇందుకూరుపేట, వైయస్సార్సీపి యువజన విభాగ నాయకులు కైలాసంశ్రీనివాసులు రెడ్డి సతీమణి కైలాసం లావణ్య ఇందుకూరు పేట మండల పరిషత్ ఉపాధ్యక్షులు నెల్లూరు జిల్లా భారతీయ జనతా కార్యాల యంలో 500 మంది కార్యకర్తలతో బిజేపిలో చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. కైలాసం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సంక్షేమం, సుపరిపాలనఅందిస్తున్న బీజేపిని సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని చెప్పారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర సెల్స్ ఇన్చార్జ్ పి సురేందర్ రెడ్డి, కోవూరు నియోజవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఇండ్ల రాఘవేంద్రరావు,బిజెపి సీనియర్ నాయకులుదువ్వూరు రాధా కృష్ణారెడ్డి, బిజెపినాయకులు మారు బోయిన శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి పరశురాం,అత్తిపాటి శరత్, వాకాటి ప్రసాద్, నెల్లూరు వెంకట శేషయ్య, దొంతలి మహేష్,సింహా చలం, సుబ్రహ్మణ్యం,వెంకయ్య,యం.రాంబాబు,పాకంలలితమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా నాన్నని, ఎంపీగావిజయసాయిరెడ్డిని గెలిపించాలి- ఆదాల హిమబిందు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆదాల ప్రభాకర్ రెడ్డినియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలో రూ.150 కోట్లకు పైబడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులుచేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సమిష్టిగాగెలిపించుకుంటే వచ్చేఐదు సంవత్సరాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు కోరారు. ఈ మేరకు ఆమె గురువారం రూరల్నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలోఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు మద్దత్తుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు పాల్గొన్నారు. అభివృద్ధికి చిరునామాగా మారిన నాన్నని శరవేగంతోఅభివృద్ధి చెందుతున్న నెల్లూరు రూరల్ ప్రాంతానికి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం అటు పారిశ్రామికంగానూ, డెవలప్మెంట్ పరంగాను మరింత ఎక్కువ స్థాయిలో అభివృద్ధిలో అడుగులు ముందుకు వేసేందుకు అవకాశం ఉందని, ఆదిశగా నెల్లూరు రూరల్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రతి గడపలో ఓటర్లకు ఆదాల హిమబిందు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. 21వ డివిజన్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఎన్నికల ప్రచారంనిర్వహిస్తున్న ఆయన కుమార్తె ఆదాల హిమబిందు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అపూర్వస్వాగతం అందించారుఈకార్యక్రమంలో కాకుటూరు లక్ష్మీ సునంద, వేలూరు శ్రీధర్ రెడ్డి,మధు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కావలి సిద్ధం సభకు తరలిరండి : ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈనెల 6వ తేదీ కావలి సమీక్షంలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు రూరల్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు భారీ తరలిరావాలని వైసిపి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిఎం బస్సు యాత్ర, సిద్ధం సభ విజయవంతం చేసేందుకు ఆయన రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, నేతలు, 18 గ్రామా లకు చెందిన నేతలతో గురువారం నెల్లూరులోని వారి నివాసంలో సమావేశమయ్యారు. డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, విజయడైరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి తదితరులతో ఆదాల ప్రభాకర్ రెడ్డి చర్చించారు. జిల్లాలో ముఖ్య మంత్రిపర్యటన విజయవంతం చేసేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 6వ తేదీనా కావలి సమీపంలో జరిగే సిద్ధం సభకు రూరల్ నుండి భారీగా కార్యకర్తలు, ప్రజలను తరలించాలని నేతలకు సూచించారు.

ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనీ, కోర్టు బ్యాక్ సైడ్ ప్రాంతాల్లో కందుకూరు నియోజక వర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ని, నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ పసుపులేటి రమణయ్య , భోగిశెట్టి మోహన్ రావు, నీలిశెట్టి శివరామకృష్ణ, కంభంశెట్టి రవీంద్ర, భోగిశెట్టి శ్రీహరి, పసుపులేటి సునీల్, భోగి శెట్టి అజయ్, నీలిశెట్టి సుబ్రహ్మణ్యం, పసుపులేటి. నరేష్, నీలిశెట్టి సుబ్రహ్మణ్యం, పాశం సురేష్, భోగిశెట్టి రమణయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా వి.సుధీర్ నియామకం

విశాలాంధ్ర బ్యూరో, నెల్లూరు : కాంగ్రెస్ పార్టీ నందు అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని తాను కాంగ్రెస్ పార్టీ నందు సామాన్య కార్యకర్త నుంచి ఈ స్థాయికి వచ్చానని కాంగ్రెస్ పార్టీ నందు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటానని తనకిచ్చిన పదవిని బాధ్యతగా నిర్వర్తిస్తానని వి.సుధీర్ తెలియజేసారు. పార్టీ ఆదేశానుసారం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయించినఅభ్యర్థులకుఅన్ని విధాల న్యాయసహాయంఅందిస్తానని తెలియజేసారు. జిల్లాలో న్యాయపరంగా ఎవరికి ఎటువంటి అవసరం వచ్చిన కాంగ్రెస్పార్టీతరపున అండగా ఉంటా మని తెలియజేసారు. తనకి ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షులుషర్మిలరెడ్డి, రాష్ట్రలీగల్ సెల్ చైర్మన్,శాస్త్రిడిసిసి అధ్యక్షులు దేవకుమార్రెడ్డి ,పిసిసి ఉపాధ్యక్షులు ఉడతా వెంకట్రావు రైతుసంగం నాయకులు శ్రీనివాసులు,బాల సుదాకర్ ఇతర నాయకులకు తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఓటరు జాబితాలో మీ పేరుందా ?

మొబైల్ ఫోన్ ద్వారా నిమిషంలో తెలుసుకోవచ్చు

- నమోదుకు ఈ నెల 14 వరకు అవకాశం

విశాలాంధ్ర - కొండాపురం : సాధారణంగా తుది ఓటర్ల జాబితా ప్రకటించిన తరువాత ఓటర్లు తమ పేరు పరిశీలించుకోవడం చేస్తుంటారు. ఇది అవసరం కూడా. గతంలో ఓటరుగా నమోదై ఓటు వేసిఉన్నా, కొత్తగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని ఉన్నా ఓటరు జాబితాలో పేరును పరిశీలించుకోవడం మన బాధ్యత. ప్రస్తుతం ఉన్న తీరికలేని పరిస్థితుల్లో చాలామంది ఆ విధంగా పరిశీలన చేసుకోవడం లేదు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం వద్దకి ఓటు వేసేందుకు వెళ్లి తమ ఓటు లేదని, తమ ఓట్లు తీసేశారని అధికారులతో వాగ్వాదం చేయడం చూస్తుంటాం. ఓటరు జాబితాలో మన ఓటు ఉందో లేదో తెలుసుకోవడం కోసం మనం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. మన మొబైల్ ఫోన్‌లో %electoralsearch.eci.gov.in% వెబ్ పేజీ తెరిచి మన ఓటరు ఎపిక్ కార్డు నెంబర్ లేదా మన వ్యక్తిగత వివరాలు లేదా మొబైల్ నెంబర్ నమోదు చేస్తే మీ పేరు ఉందో లేదో వెంటనే తెలిసిపోతుంది. ఇందుకు కేవలం రెండు నిమిషాల సమయం కేటాయిస్తే సరిపోతుంది. ఒకవేళ జాబితాలో ఓటు లేకపోతే ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈనెల 14 వరకు అవకాశం ఉంది. ఎందుకైనా మంచిది ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో సరి చూసుకోండి.

ఇళ్లకే రేషన్ అందించాలని టిడిపి వినతి

విశాలాంధ్ర- మనుబోలు: ఇళ్ల వద్దకే రేషన్ అందించాలని మనుబోలు టిడిపి నాయకులు తాహసిల్దార్ చిరంజీవి కు గురువారం వినతిపత్రం అందజేశారు. మునుగోలు మండలంలో నలుగురు ఎండియు ఆపరేటర్లు రాజీనామా చేయడంతో ఆయా ప్రాంతాల్లో రేషన్ సరుకులు డీలర్ల వద్ద తీసుకోవాలని రెవెన్యూ అధికారులు తెలిపిన విషయం అందరికీ విహితమే ఈ క్రమంలో టిడిపి నాయకులు గతంలో లాగే ఎండిఓ ఆపరేటర్ల ద్వారానే ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించాలని విన్నవించారు. దీనికి తాహసిల్దార్ చిరంజీవి స్పందించి ఎండియు ఆపరేటర్ ద్వారా అదేవిధంగా డీలర్ల వద్ద రేషన్ సరుకులు ప్రజలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండు శేఖర్ రెడ్డి, అంకయ్య గౌడ్, రాయపాటి కిరణ్, జితేంద్ర, తదితర టిడిపి నాయకులు ఉన్నారు.